# భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా

## శ్రీ సత్యసాయి పాదుకాష్టకము
## శ్రీ సత్యసాయి చాలీసా





# శ్రీ సత్యసాయి పాదుకాష్టకము

1. మా మనాధ మాశ్రితం భవాబ్ధినిషురాహతం
నైక భీతి కంపితం ప్రకంపితం చ్యుతాత్మనా
ప్రోక్షితుం దయారసేన రక్షితుం కటాక్షతః
సత్యసాయి పాదుకే.... శ్రీ సత్యసాయి పాదుకే
యువాం భజామి సంతతమ్.

2. ఆ ప్రభాత మానిశం సదాస్మరేయమాలయం
సాయినం కృపాలయం మనోహరం పరాత్పరమ్
దుర్లభోర్చనాయ సోక్షిదర్శనాయ వాగ్రతః
సత్యసాయి పాదుకే.... శ్రీ సత్యసాయి పాదుకే
యువాం భజామి సంతతమ్.

3. రామ పాదుకాభి పూజనం శ్రుతం ముహుర్ముహు
ర్భక్తి తత్పరేణ యత్కృతం కృతేనుజన్మనా
భారతీయ తత్కృతే కృతార్థతాకృతేద్యమే
సత్యసాయి పాదుకే.... శ్రీ సత్యసాయి పాదుకే
యువాం భజామి సంతతమ్.

4. సర్వకంజ సంభవాండ సంగ్రహం సుదుర్వహం
హేలయావహన్ ప్రసిద్ధిమాప్తవాన్ మహేశ్వరః
తస్య సుస్థితే రిహాస్తి వాం యుగం నిరంతరం
సత్యసాయి పాదుకే.... శ్రీ సత్యసాయి పాదుకే
యువాం భజామి సంతతమ్.

5. పూజనం యథాప్రభోః ఫలం దదాతి చిద్ఘనం

పాదయోస్తథేతి కథ్యతే బుధైర్యథార్థతః

పాదరక్షణాత్ సమర్థ సద్విచక్షణాచ్చవాం

సత్యసాయి పాదుకే.... శ్రీ సత్యసాయి పాదుకే

యువాం భజామి సంతతమ్.

6. పూజ్యపాద సంశ్రయేణ పూజ్యతాస్తి చేత్,స్మయో

వాపి విస్మయో భవేత్కథం? కృతాత్మనోవృథా

కాంత సంగమా దయోపి కాంత ఏవ జాయతే

సత్యసాయి పాదుకే.... శ్రీ సత్యసాయిపాదుకే

యువాం భజామి సంతతమ్.

7. స్థాపయన్ సమున్నతాసనే సుశోభనే ప్రగే

భక్తి యుక్త చేతసా సహాక్షతై స్సుమాదికైః

మంజులోక్తి రంజితార్థ భావ పూర్ణకీర్తనైః

సత్యసాయి పాదుకే.... శ్రీ సత్యసాయి పాదుకే

యువాం భజామి సంతతమ్.

8. కామయేహ్యనన్యచింతనం బహుత్వకృంతనం

కామ భంజనం పరాత్పరేచ నిత్యరంజనమ్

కామయేచ సత్య దర్శనం న దుర్విమర్శనం

సత్యసాయి పాదుకే..... శ్రీ సత్యసాయి పాదుకే

యువాం భజామి సంతతమ్.

ఫలశ్రుతి

పరతాం శృణ్వతాం చేదం భవతాత్ పాదుకాష్టకమ్

మహిమ్నాసాయినాథస్య పురుషార్థప్రదాయకమ్

ఓం శ్రీ సాయిరాం

# శ్రీ సత్యసాయి చాలీసా

1. జయ పర్తీశ్వర జయ సాయీశ్వర ॥ 2 ॥

జయము జయము శివ శంకర హరిహర

॥ 2 ॥

జయము మహేశ్వర జయము శుభంకర

జయము పరాత్పర భక్తవ శంకర

॥జయ పర్తీశ్వర॥

2. ఈశ్వరాంబ సుత సృష్టి విధాతా, ఈప్సితార్థ

వరదాయక మహితా

త్రిమూర్తి రూపా దత్తాత్రేయ, త్రిగుణాతీత

దీనరక్షకా

సకల జీవ హృదయాంతర్వాసీ, సద్గుణ రాసి

ప్రశాంతివాసి

మున్ను షిరిడిలో నేడు పర్తిలో సాయి

నామమున వెలసిన ఈశా

॥జయ పర్తీశ్వర॥

3. సత్యము ధర్మము నుద్ధరింపగా, శాంతి

ప్రేమలను ధరను నింపగా

అవతారమ్మును దాల్చిన సాయి,

అనుగ్రహము కురిపింపగ దోయి

కరుణా దృష్టిని భక్తుల జూతువు,

ఘనరోగములను హరించి బ్రోతువు

హస్తచాలనము చేత సృజింతువు,

ఆశ్చర్యముగా  వస్తువులెన్నో

॥జయ పర్తీశ్వర॥

4. భక్తులకెన్నో బహుమతులిత్తువు, భుక్తిని శక్తిని ముక్తి నిచ్చెదవు

ఒకే సమయమున పెక్కు దేశముల, దరిశన మొసగుచు మహిమ చూపెదవు

సత్య సనాతన సారథి నీవే, సకల శక్తులకు నిలయము నీవే

లేదు లేదు నీకసాధ్యమేదీ, లీలా నాటక కార్య వినోదీ

॥జయ పర్తీశ్వర॥

5. భక్తుల వెంటనే జంటనె కంటనె వుంటానని
సాయీశుడు పలుకును
జనులొక్కడుగును తనకై వేసిన, సాయి
పదడుగులు వేయుచు వచ్చును
సర్వమతమ్ముల కొకటే గమ్యము అనెడు
సాయి అందరకు శరణ్యము
నన్ను నమ్మి నీ భారమునంతయు నా పై
వేసిన నేను మోసెదనను

॥జయ పర్తీశ్వర॥

6. నేనుండగ భయమెందుకు నీకని సాయి
భక్తులకు అభయ మొసంగును స్వార్థ త్యాగము
జితేంద్రియత్వము, సత్సంగత్వము ముక్తికి

మార్గము పరోపకారమె పరమధర్మమగు,
పరులహింసయే నరక హేతువగు అతి
భాషణయే మతికి హానియగు
మితభాషణయే మతికి హాయియగు

॥జయ పర్తీశ్వర॥

7. గ్రామ సేవయే రామ సేవయగు, ప్రేమ
తత్వమే దైవతత్వమగు
దయగల హృదయమే దైవ మందిరము
దయయే లేనిచో దయ్యముతో సరి
పరదూషణయే పాప పోషణము,
నరులందరు దివ్యాత్మ రూపులే
దైవ ప్రీతియు, పాప భీతియును

సంఘనీతియును కావలె జనులకు

॥జయ పర్తీశ్వర॥

8. కులముకన్నను గుణమే గొప్పది,

గుణశీలమ్ముల మెచ్చును దేవుడు

విద్యకు లక్ష్యము మంచి నడతయే, అహము

విడచి వినయమ్ము పెంచుకో

మదిలో సమతను శాంతి నింపుకో,

మానవతా విలువలను పెంచుకో

నీకే నచ్చని పరుల చేష్టలను నీ వెన్నడును

చేయకుండుమా

॥జయ పర్తీశ్వర॥

9. చేతులు సమాజ సేవనుంచుమా, చిత్తము

వైరాగ్యముతో నింపుమా

కరుణయు ప్రేమయు కలిగినట్టి యా నరుడే

శివుడగు లేనిచో శవమగు

మనస్సు మాటయు క్రియయు నొకటిగ

మసలెడు నరుడే దేవుని చేరును

అను సాయీశుని బోధలనెవ్వరు

ఆచరింతురో వారు సుఖింతురు

॥జయ పర్తీశ్వర॥

10. సత్య ప్రచారా ధర్మాధారా శాంతి స్వభావ

ప్రేమావతారా

శివశక్త్యాత్మక సంకట హరణ

సిరిసంపదలిడు కరుణాభరణా

మాతయు, పితయును గురువు దైవమని

నమ్మితిమయ్య నీవే సర్వమని

దుర్గాలక్ష్మీ సరస్వతి అంబా దుఃఖనివారిణి

సాయి జగదంబ ॥జయ పర్తీశ్వర॥

11. అసత్తునుండి సత్య పదవికిని, తమస్సు

నుండి జ్యోతి పథమునకు

మృత్యువునుండి అమృత స్థితికిని, నడిపి

మమ్మునీ దరికి చేర్చుమా

శ్రద్ధయు సహనము భక్తి నమ్మకము వున్న

వారే పొందెదరు సాయి దయ

జమయు నీకు ప్రభూ జయమో సాయి

శరణాగతులము కావగదోయీ

॥జయ పర్తీశ్వర॥




Sathyam -984 999 6538